మంగళవారం
18 మార్చి
2025

పేజీలు : 06
సంపుటి : 04
సంచిక : 110

TELTEL/2021/81079

ఆంధ్రప్రదేశ్

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం
ఎడిటర్ : అనిల్ కుమార్

హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

కావలెను

విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



# ఎంపిలకు రాష్ట్రపతి అల్పాహార విందు

☛ హాజరైన పలు రాష్ట్రాల ఎంపిలు

**న్యూఢిల్లీ,అక్షరవిజేత :మార్చి 17:** ఆంధ్రప్రదేశ్‌తోపాటు పలు రాష్ట్రాల ఎంపీలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అల్పాహార విందు ఇచ్చారు. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో ఎంపీలకు అల్పాహార విందు ఇచ్చారు. ఈ విందులో పాల్గొన్న ఎంపీలందర్నీ కలిసి.. వారి వారి పార్లమెంట్ నియోజకవర్గ విశేషాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ ఓం బిర్లాతోపాటు- కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా తదితరులు హాజరయ్యారు. అలాగే ఏపీ, కేరళ, కర్ణాటక, హర్యానాకు చెందిన ఎంపీలు ఈ అల్పాహార విందుకు విచ్చేశారు. ఈ అల్పాహార విందుకు ఆహ్వానించినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎంపీలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



# ఎపి సమగ్రాభివృద్ధికి విజన్ డాక్యుమెంట్

- 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించాం
- అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ చర్చపై చంద్రబాబు

**అమరావతి, అక్షరవిజేత : మార్చి 17:** గత వైసీపీ పాలన కారణంగా ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్‌లో పెట్టగలిగామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అయితే రాష్ట్ర భవిష్యత్తు కోసం దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే రూ. 308 లక్షల కోట్ల రాష్ట్ర స్థూల ఉత్పత్తి సాధించేలా ప్రణాళికలు తయారు చేశామన్నారు. 1990లలో సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం విజన్ 2020 తీసుకు వచ్చామని గుర్తు చేశారు. తద్వారా నాడు చెప్పిన దాని కంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అధిక ప్రయోజనమే కలిగిందని తెలిపారు.అయితే 2047 వికసిత్ భారత్‌ను ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌ని కూడా అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించామని చెప్పారు. అందులో ఎమ్మెల్యేలను సైతం భాగస్వాములుగా చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించామని వివరించారు.ఇక ప్రతి ఏటా రూ. 15 శాతం వృద్ధి రేటు-తో రూ. 55 లక్షల తలసరి ఆదాయం సాధించేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించామని వివరించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి

వివరాలు 2లో

# గత ప్రభుత్వం పోలీసులను విఆర్‌లో ఉంచింది

- మండలిలో మంత్రి అనిత వెల్లడి



**అమరావతి,అక్షరవిజేత : మార్చి 17:** గత ప్రభుత్వం పెద్ద ఎత్తున పోలీసులను విఆర్ లో ఉంచిందని ఎపి హోం మంత్రి అనిత తెలిపారు. పోలీసులను విఆర్‌లో ఉంచడంపై శాసన మండలిలో చర్చ జరిగింది. సభ్యుల

వివరాలు 2లో

వివరాలు 2లో

# అమరావతికి వచ్చేందుకు బిట్స్ సిద్ధం

☛ ప్రభుత్వ వర్సిటీల్లో పరిపాలనకు యూనిఫైడ్ చట్టం
☛ మాదక ద్రవ్యాల నివారణకు చైతన్యం తీసుకువస్తున్నాం
☛ ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుపై శాసనమండలిలో లోకేశ్



**అమరావతి,అక్షరవిజేత : మార్చి 17:** అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి పలు ప్రాంతాల్లో యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలను తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నామని, అమరావతికి వచ్చేందుకు బిట్స్ సిద్ధంగా ఉందని చెప్పారు. ప్రభుత్వ వర్సిటీల్లో పరిపాలనకు యూనిఫైడ్ చట్టం తీసుకొస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన యాక్టును మొత్తం పరిశీలన చేసి మార్పులు, చేర్పులు చేస్తామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుపై

వివరాలు 2లో



# తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం

- వారానికి రెండు రోజులు బ్రేక్‌కు టిటిడి అనుమతి

**తిరుమల,అక్షరవిజేత : మార్చి 17:** తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి శుభవార్త వినిపించింది.. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్

వివరాలు 2లో

# వైఎస్సార్ జిల్లా ఇక వైఎస్సార్ కడప

☛ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేబినేట్ ఆమోదం
☛ ప్రైవేట్ వర్సిటీ చట్టసవరణ విల్లుకు ఆమద ముద్ర
☛ కేబినేల్ అనంతరం బాబుతో పవన్ కళ్యాణ్ భేటీ



**అమరావతి,అక్షరవిజేత :మార్చి 17:** వైఎస్ఆర్ జిల్లా పేరు మార్పుపై చంద్రబాబు సారథ్యం లోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వైఎస్ఆర్ కడపగా జిల్లా పేరు మార్చాలని నిర్ణయించింది. సోమవారం అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైఎస్ఆర్ జిల్లాకు కడప పేరు కలుపుతూ కెబినెట్ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇకపై వైఎస్ఆర్ జిల్లాను వైఎస్ఆర్ కడప జిల్లాగా పరిగణించనున్నారు. గతంలో వైఎస్ఆర్ కడప జిల్లా పేరు ఉండేది. అయితే గత వైసీపీ ప్రభుత్వం జిల్లా పేరులోని కడప తొలగించింది. దీంతో నాటి నుంచి వైఎస్ఆర్ జిల్లాగా వ్యవహరిస్తు న్నారు. రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.

వివరాలు 2లో



# అసెంబ్లీలో సెల్ ఫోన్ మాట్లాడరాదు

- సభ్యులకు డిప్యూటి స్పీకర్ రఘురామ సూచన
-పిహెచ్‌సిలపై దృష్టి పెట్టామన్న మంత్రి సత్యకుమార్

**అమరావతి,అక్షరవిజేత :మార్చి 17:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు క్వశ్చన్ అవర్‌తో ప్రారంభం అయ్యాయి. నెల్లూరు జిల్లాలో నీటి సమస్య, పశు వైద్య కళాశాలపై క్వశ్చన్ అవర్‌లో చర్చ జరిగింది. అయితే అసెంబ్లీలో కొంతమంది సభ్యులు ఫోన్ మాట్లాడుతుండడంను

వివరాలు 2లో

# సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి రైల్వే లైన్ ఆమోదం

☛ దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం దక్కింది
☛ రైల్వే బడ్జెట్ చర్చలు ఎంపి కేశినేని చిన్ని



**న్యూఢిల్లీ,అక్షరవిజేత : మార్చి 17:** ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో రైల్వే బడ్జెట్ కేటాయింపులు 2019-20లో రూ.68,000 కోట్ల నుంచి 2025-26 నాటికి రూ.2 లక్షల కోట్లకు పెరిగిం దని తెలుగుదేశం విజయవాడ ఎంపీ కేశినేని శివ నాథ్ (చిన్ని) తెలిపారు. సోమవారం లోక్‌సభలో రైల్వేపై డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి రైల్వే లైన్‌ను ఆమోదించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ రైల్వే బడ్జెట్ దేశా రైల్వే భవిష్యత్తుకు అనుకూలంగా మార్చాలనే ఎన్డీఏ ప్రభుత్వ నిబద్ధత ప్రతిబింబిస్తోందని అన్నారు. విజయ వాడ సమీపంలోని పరిటాలలో

వివరాలు 2లో

# సహకార బ్యాంకుల్లో భారీ అవినీతి

☛ హౌజ్ కమిటీ వేయాలని పలువురు సభ్యుల డిమాండ్
☛ విచారణలో నిగ్గు తేలుస్తామన్న మంత్రి అచ్చన్నాయుడు



**అమరావతి,అక్షరవిజేత :మార్చి 17:** సహకార బ్యాంకుల్లో అవకతవకలపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు సభకు హామీ ఇచ్చారు. ఇక్కడి బ్యాంకుల్లో కుంభకోణాలపై విచారణ జరుగుతోందని అన్నారు. 2019 నుంచి 24 వరకు డీసీసీబీలో భారీ స్థాయిలో అవినీతి జరిగిన మాట వాస్తవమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

వివరాలు 2లో

## గత ప్రభుత్వం పోలీసులను విఆర్‌లో ఉంచింది

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నలకు అనిత సమాధానాలు ఇచ్చారు. విఆర్ లో ఉన్న పోలీసులకు గత ప్రభుత్వం జీతం ఇవ్వలేదని విమర్శించారు. పోలీసులను విఆర్ లో ఉంచితే గతంలో 50 శాతం జీతం ఇచ్చేవారన్నారు. కక్షపూరితంగా గత ప్రభుత్వం పోలీసులను విఆర్ కు పంపిందని, కొందరు పోలీసులకు గత ప్రభుత్వం 3-4 ఏళ్లు జీతాలు ఆపిందని వెల్లడించారు. ఉద్యోగిపై విఆర్‌ను ఎత్తివేయగానే పెండింగ్ వేతనం ఇస్తున్నామని, విఆర్ లో ఉన్న పోలీసులకు వేతనం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

## అమరావతికి వచ్చేందుకు బిట్స్ సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

శాసనమండలిలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానం ఇచ్చారు. అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి పలు ప్రాంతాల్లో యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తాం. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలను తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నాం. అమరావతికి వచ్చేందుకు బిట్స్ సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన యాక్టు వల్ల ఇబ్బందులు ఏర్పడ్డాయి. మన చట్టాలు ప్రైవేట్ రంగంలో విశ్వ విద్యాలయాలు రాకుండా చేశాయి. యూజీసీ నిబంధనలకు కూడా వ్యతిరేకంగా ఉన్నాయి. ప్రస్తుతం అన్నీ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నాం. యాక్టు మొత్తం పరిశీలన చేసి మార్పులు, చేర్పులు చేస్తాం. మాదక ద్రవ్యాల నివారణకు చైతన్యం తీసుకువస్తున్నాం. గంజాయి పంటను ఇతర పంటలతో కలిపి సాగు చేస్తున్నారు. అవి కూడా డ్రోన్స్ సాయంతో గుర్తించి అరికడతాం' అని మంత్రి నారా లోకేశ్ చెప్పారు.

## తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం


(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయడం.. టీటీడీ కూడా సిఫార్సు లేఖలకు అనుమతిస్తామని చెప్పినా.. అది కార్యరూపం దాల్చకపోవడంతో.. టీటీడీ అధికారులపై విమర్శలు పెరిగాయి.. ఈ నేపథ్యంలో.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు శుభవార్త చెప్పింది టీటీడీ.. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధులు సిఫార్సు లేఖలు స్వీకరించబోతోంది అయితే, తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై సోమవారం, మంగళవారాల్లో బ్రేక్ దర్శనాలు కల్పించనున్నారు. ఇక, బుధవారం ,గురువారం రోజుల్లో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను జారీ చేయనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది.

## అసెంబ్లీలో సెల్ ఫోన్ మాట్లాడరాదు

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు గమించారు. అత్యవసర పరిస్థితి అయితే ఫోన్ బయటకు వెళ్లి మాట్లాడాలని, ఫోన్‌ను సభ్యులు సైలెంట్‌లో పెట్టుకోవాలని సూచించారు. ఇది విజ్ఞప్తి అని, విజ్ఞప్తులు ఒకటి రెండు సార్లు మాత్రమే ఉంటాయని డిప్యూటీ స్పీకర్ హెచ్చరించారు. అసెంబ్లీలో జామర్లు పెట్టాలని సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అనగా.. మన బలహీనత జామర్లపైకి నెట్టొద్దని డిప్యూటీ స్పీకర్ సమాధానం ఇచ్చారు. అసెంబ్లీలో పీహెచ్‌సీలపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. పీహెచ్‌సీల నిర్మాణంపై దృష్టి పెట్టామని, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా పీహెచ్‌సీల ఆధునికీకరణ జరుగుతుందన్నారు. వెంటనే ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో సరైన సౌకర్యాలు లేవని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించి కనీస సౌకర్యాలు కూడా కిడ్నీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో ఏర్పాటు చేయలేదని అచ్చెన్నాయుడు



పేర్కొన్నారు. ఈ విషయంలో మంత్రి సత్యకుమార్ దృష్టి పెట్టాలని కోరారు. గత ప్రభుత్వంలో రైతులు అనేక రకాల సమస్యలు ఎదుర్కొన్నారన్న సభ్యులు తెలిపారు. వ్యవసాయంలో ఎలాంటి ఆధునిక చర్యలు తీసుకుంటారనే అంశంపై సభ్యులు ప్రశ్నలు అడిగారు.

## ఎపి సమగ్రాభివృద్ధికి విజన్ డాక్యుమెంట్

(మొదటి పేజీ తరువాయి)

రూ. 18,65,704 కోట్ల మేర.. తలసరి ఆదాయం రూ. 3.47 లక్షల లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. 2014-19 కన్నా 1.5 శాతం అదనంగా పెరుగుదల ఉండాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుందని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల వేళ.. మూడు పార్టీలు రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చాయని గుర్తు చేశాయి. దీంతో 93 శాతం అనుకూల ఫలితాలు వచ్చాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ... గతంలో తన ఓటమికి ఎవరూ బాధ్యులు కాదని, తన ఓటమికి తానే కారణం అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2004, 2019 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఓటమికి కారణం తానేనని, తనను ఎవరూ ఓడించలేదని అన్నారు. తాను కొన్ని పనులు చేయకపోవడం వల్లే అపుడు ఓటమి చెందామని తెలిపారు. ప్రజల కోసం పని చేస్తూ.. పార్టీని, ఎమ్మెల్యేలను సమన్వయం చేయలేక పోయాయని, ఆ పొరపాటు నుంచి ఎంతో నేర్చుకొని మళ్ళీ విజయం సాధించాం అని వెల్లడించారు. ప్రజాసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపితేనే ప్రజలు వెంట ఉంటారని, లేదంటే ప్రజలు మనలను పక్కన పెట్టేస్తారని అన్నారు. మరోసారి టీడీపీకి అలాంటి పరిస్థితి తీసుకురాబోనని చంద్రబాబు అసెంబ్లీలో ఉద్ఘాటించారు. ఇక రానున్న ఉగాది నుంచి ఎపిలోని ప్రతి నియోజకవర్గంలో పీ 4 విధానం అమలు చేస్తామని ప్రకటించారు. పేదలకు చేయూత ఇవ్వడానికి వీలుగా జాబితా సిద్ధం చేస్తామన్నారు. 2029లో ప్రజలకు ఏం చేస్తామో ముందే చెప్పి ఎన్నికలకు వెళదామని కూటమి సభ్యులకు సిఎం సూచించారు.

## వైఎస్సార్ జిల్లా ఇక వైఎస్సార్ కడప

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. మంత్రులతో మాట్లాడిన అనంతరం ఎస్సీ వర్గీకరణ బిల్లుపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజీవ్ రంజన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించింది. రాష్ట్రం యూనిట్‌గా రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. జిల్లా యూనిట్‌గా చేయాలని కొంతమంది మంత్రులు కోరారు. అలా చేస్తే న్యాయ పరమైన చిక్కులు వస్తాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి నివేదికను యధాతధంగా ఆమోదిద్దామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీ కేబినెట్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ యునివర్సిటీస్ యాక్ట్- 2016 సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది.. వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ -టెక్నాలజికల్ యూనివర్సిటీ నంబూరు, పెద్ద కాకానికి బ్రౌన్ ఫీల్డ్ క్యాటగిరి కింద అనుమతిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్, రెగ్యులేషన్ యాక్ట్- 2025 డ్రాఫ్ట్ బిల్లును అప్రూవ్ చేసింది.. ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్ మున్సిపల్ స్కూళ్లకు ఇది వర్తింప జేయనున్నారు.. ఇక, సీఆర్డీఏ పరిధిలో మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు మేరకు భూములు కేటాయింపునకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది.. అమరావతిలోని సీఆర్డీఏ పరిధిలో ఎన్- 10 నుంచి ఎన్ 13 వరకు... ఈ1 జంక్షన్ నుండి సీఆర్డీఏ సరిహద్దుల వరకు 1082 కోట్ల రూపాయలతో 400కెవి డిసి లైన్ ఏర్పాటు-కు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. మరోవైపు.. బుడమేరు డివిజన్ కు సంబంధించి మెకానికల్, ఎలక్ట్రికల్ యంత్రాల రిపేర్లకు పరిపాలన అనుమతి జారీకి కేబినెట్ ఆమోదం తెలిపింది.. ఏపీలో స్టార్ట్ అప్ ఇన్నోవేషన్ ఎకో సిస్టం ఏర్పాటు-కు నిర్ణయం తీసుకున్నారు.. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ స్టార్టప్ పాలసీ 4.0కు ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది.. ప్రభుత్వ హామీ మేరకు చేనేత కార్మికులకు 200 యూనిట్లు-, పవర్లూమ్‌లకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు ఇచ్చే అంశంపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు ఛాంబర్ కి వెళ్లి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఆయనతో ప్రత్యేకంగా భేటీ- అయ్యారు.. తాజా రాజకీయ పరిణామాలపై సీఎం, డిప్యూటీ సీఎం మధ్య చర్చకు వచ్చినట్టు-గా తెలుస్తుండగా.. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం.. మరోవైపు ఢిల్లీ పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధం అయ్యారు.. ఢిల్లీ టూర్‌లో ప్రధాని నరేంద్ర మోడీని కలవనున్న ఆయన.. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులు ప్రారంభించడానికి ప్రధానిని ఆహ్వానించడంపై కూడా చర్చ జరిగినట్లు- తెలుస్తోంది.

## సహకార బ్యాంకుల్లో భారీ అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

పలువురు సభ్యులు ఈ సందర్భంగా మంత్రిని డిమాండ్ చేశారు. అయితే విచారణ పారదర్శకంగా సాగుతోందన్నారు. దీనికి కారణం డీసీసీబీలలో ఓ విధానం లెక్క లేదన్నారు. ఓ జీవో ఇచ్చి సెక్రటరీలు, డీసీసీబీలను అందరిని బదిలీ చేయాలని వెళ్లామన్నారు. హైకోర్టు దాన్నిస్టే చేశారని.. స్టే వెకేట్ చేయించి ముందుకు వెళతామన్నారు. 9 నెలల్లో వచ్చిన ఫిర్యాదులు అన్నింటిపై వెంటనే యాక్షన్‌కు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. సభ్యులు చెప్పిన ప్రతీ విషయంపై ఒక ప్రోసీజర్ ప్రకారం ఆఫీసర్లతో ఓ ఎం-కై-÷-వరీ వేస్తున్నామని తెలిపారు. కృష్ణా, గుంటూరు జిల్లాలో జరిగిన అవినీతి ఎక్కడా జరగలేదని.. దాన్ని అంగీకరిస్తున్నామన్నారు. డీసీసీబీ బ్యాంకులకు సంబంధంలేని విషయాలను ఇంక్లూడ్ చేశారన్నారు. అధికారుల ఎంక్వైవరీ రిపోర్టు వచ్చిందని... దాని ఆధారంగా మరో విచారణ వేశామన్నారు. ఆ రిపోర్టు రాగానే యాక్షన్ తీసుకుంటామని తెలిపారు. పాతవాళ్ళను 6,7 ని నాబార్డుకు చెప్పి తొలగించి కొత్తవారిని వేయించామన్నారు. ఓ -టైం బౌండ్ ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. కింది స్థాయిలో చర్యలు కాదని.. పై స్థాయిలో నుంచి కింది స్థాయి వరకూ చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అవసరం అయితే ముఖ్యమంత్రి తో మాట్లాడి మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. పీఏసీఎస్ లు, డీసీసీబీలను డిజిటలైజ్ చేయాలని నిర్ణయించామన్నారు. ఏప్రిల్‌తో ఈ బ్యాంకులను కూడా డిజిటలైజ్ పూర్తి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శాసనసభలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ.. సుమారు 5వే లకోట్ల రూపాయలు మేర సహకార బ్యాంకుల్లో దోపిడీ జరిగిందని తెలిపారు. ఒక్క గుంటూరు జిల్లాలోనే రూ.600 కోట్ల రూపాయలు రైతుల కోసం పనిచేయాల్సిన బ్యాంకు ద్వారా దోచేశారన్నారు. ఆప్కాబ్, డీసీసీబీ నుంచి ఆర్గనైజ్‌డ్‌గా జరిగిన కుంభకోణం ఇది అని అన్నారు. పైనుంచి కింది దాకా అధికారంలో ఉన్న వాళ్ళ ఒత్తిడి, పర్యవేక్షణతోనే జరిగిందని తెలిపారు. రైతుల పేరున బోగస్ రుణాలు తీసుకున్నారని ఆరోపించారు. డీసీసీబీ స్థాయిలో త్రీ మ్యాన్ కమిటీ- నియమించుకొని అయిదేళ్లలో కాంట్రాక్ట్ బేసిస్‌పై 50 మందిని నియమించుకున్నారని తెలిపారు. వాళ్లకు సంబంధించిన వారు సెంట్రల్ బ్యాంకులో తిష్ట వేసి రివెన్యూ అధికారులతో కుమ్మ-కై-÷-క కొన్ని బ్రాంచ్‌లపై ఒత్తిడి చేశారన్నారు. రెవెన్యూ అధికారులు, డీసీసీబీ అధికారులు కొల్యూడ్ అయి వందల కోట్లు- దోచేశారని మండిపడ్డారు. డ్వాక్రా సంఘాల పేరు మీద 3 మ్యాన్ కమిటీ- మేనేజ్మెంట్‌లు ఒత్తిడి చేసి ప్రైవేటు-బ్యాంకుల నుంచి సెంట్రల్ బ్యాంకులకే మార్చారన్నారు. రూ.200 కోట్లు- ఈ విధంగా తినేశారని.... 2 కోట్ల రూపాయల కింద డ్వాక్రా సంఘాలకు లోన్ ఇచ్చి ప్రభుత్వం మారాక ఆయనే డబ్బులు కడుతున్నారన్నారు. పొన్నూరు బ్రాంచ్‌లో వడ్డీ మాఫీ కింద పడే డబ్బులను రెండు కోట్లు- బదిలీ చేసుకొని ఇల్లు కట్టి ఇప్పుడు తిరిగి కడుతున్నారన్నారు. వారు ఇప్పటికీ అదే బ్యాంకుల్లో అధికారులుగా ఉన్నారన్నారు. గోడౌన్ల పేర్ల మీద ఆప్కాబ్ నుంచి పీఏసీఎస్ సొసైటీ-లపై ఒత్తిడి చేసి స్మశానాలలో కడుతున్నారని మండిపడ్డారు. లేఅవుట్ సైట్లలో, ట్యాంకు పోరంబోకులపై ఈ గోడౌన్లు కడుతున్నారన్నారు. ఋణం పీఏసీఎస్ సోసైటీ- నుంచి తీసుకొని గోడౌన్లను ఎక్కడ బడితే అక్కడ కట్టారన్నారు. సోసైటీ స్థలం కాని దానిలో ఎలా గోడౌన్లు కడతారని ప్రశ్నించారు. గతంలో స్కూళ్ళ స్థలాల్లో సచివాలయాలు ఎలా కడతారని కూల్చమని హైకోర్టు చెప్పిందని గుర్తుచేశారు. ఆప్కాబ్ ఎండీలు, డీసీసీబి ఛైర్మన్‌లపై చర్యలు తీసుకోవాలని కోరారు. త్రీ మ్యాన్ కమిటీ- వస్తే అడ్డగోలుగా దోచుకోమని చెప్పడం లేదు అనే విషయం గుర్తించాలన్నారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ రిపోర్టు ప్రకారం అమూల్ కోసం జగనన్న పాలవెల్లువ పేరు మీద రూ.11 కోట్లు- ఋణాలు, జగనన్న తోడుకు రూ.20 కోట్లు-, ఫిష్ ఆంధ్రాకు , వ్యవసాయ పర్మిట్‌లకు ఎలా ఋణాలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం మారాక రెండు నెలల వరకూ ఎం-కై-÷-వరీ వేయలేదన్నారు. రైతులు సోమ్మును దోచుకొని దిగజారే పరిస్థితికి గత ప్రభుత్వం వచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర స్థాయిలో ఉన్నత సీనియర్ ఐఏఎస్ అధికారితో విచారణ చేయించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర డిమాండ్ చేశారు.

## ఓబులాపురం మైనింగ్ కేసు

- బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌ను కొట్టివేత

**హైదరాబాద్ మార్చి, 17:** ఓబులాపురం మైనింగ్ కేసులో బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ప్రస్తుతం ఈ కేసు సీబీఐ కోర్టులో విచారణ దశలో ఉన్నందున పిటిషన్‌పై విచారణ చేపట్టలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై 2009లో సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసులో గాలి జనార్దన్‌రెడ్డి, బీవీ శ్రీనివాస్‌రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేయగా.. ప్రస్తుతం వారు బెయిల్‌పై ఉన్నారు. ఈ కేసులో భాగంగా ఓబులాపురం గనులను పరిశీలించిన సర్వే విభాగం అధికారి అక్రమాలు చోటు- చేసుకున్నట్లు- నివేదిక ఇచ్చారు. గతేడాది జనవరిలో సీబీఐ కోర్టులో సర్వే విభాగం అధికారిని క్రాస్ ఎగ్జామినేషన్ కూడా చేశారు. అయితే, ఆ అధికారి తప్పుడు సమాచారం ఇచ్చారని ఆర్నెళ్ల తర్వాత సీబీఐ కోర్టులో బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆయన్ను మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌ను సీబీఐ కోర్టు కొట్టివేసింది. సీబీఐ కోర్టు ఉత్తర్వులను ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ కోర్టు ఓఎంసీ కేసును వేగంగా విచారిస్తోందని తెలిపింది. ఈ దశలో సాక్షిని మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు అవకాశం ఇవ్వలేమని స్పష్టం చేసింది. బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌లో సరైన కారణాలు కూడా పేర్కొనలేదని తెలిపింది.

## సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి రైల్వే లైన్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

మల్టీ-మోడల్ కమర్షియల్ కార్గో -టె-ర్మినల్ ఏర్పాటు- చేయడాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ స్వాగతించారు. అమరావతి రాజధానిని ప్రధాన నగరాలు, ఓడరేవులతో అనుసంధానిచడం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలో అమరావతి రైల్వే లైన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కోచ్ ఉత్పత్తి లక్ష్యం 2023-24 నుంచి 2024-25 వరకు 11శాతం పెరిగిందని, దేశీయ తయారీలో పురోగతిని పరిగణనలోకి తీసుకుంటూ కోచ్‌లను ఎగుమతి చేసే సామర్థ్యాన్ని ప్రభుత్వం అన్వేషించాలని ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. గత మూడేళ్లుగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద స్టేషన్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఎంపీ కేశినేని శివనాథ్ తీసుకెళ్లారు. విజయవాడ గుణదల-బెజవాడ క్రాసింగ్ వద్ద ఆర్ఓబీ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంతో జాయింట్ సర్వే పూర్తి కాగా, ఈ ప్రతిపాదన ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వద్ద ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్న అంశాన్ని ఎంపీ శివనాథ్ ప్రస్తావించారు. అజిత్‌సింగ్ నగర్‌లో ఆర్ఓబీ లేకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు వివరించి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ జోక్యం చేసుకుని పరిష్కరించాలని ఎంపీ శివనాథ్ కోరారు. కేందప్రభుత్వం రైల్వే వేగవంతమైన, మెరుగైన సమర్థత, స్థిరత్వాన్ని నిర్ధారించడంపై దృష్టి కేంద్రీకరించడం శుభ పరిణామమని అన్నారు. రైల్వే రూట్లలో 97శాతం విద్యుద్దీకరణలో సుస్థిరత పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆధునికీకరణ కోసం 1,337 స్టేషన్లను ఎంపిక చేసినట్లు- తెలిపారు. 136 వందే భారత్ రైళ్ల ఏర్పాటు-తో సుదూర ప్రాంతాలకు వేగవంతమైన అనుసంధానం గణనీయంగా మెరుగుపడిందని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

## ట్రూడౌన్ పేరుతో ఛార్జీలు సరికాదు

- మభ్యపెట్టే విధానం మానుకోవాలి: సిపిఎం

**అమరావతి మార్చి, 17:** విద్యుత్ భారాలపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ట్రూడౌన్ పేరుతో మభ్యపరిచే ప్రచారం సరికాదని.. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఎపి ట్రాన్స్‌లో 2014-19 సంవత్సరాలకు సంబంధించి రూ.1050 కోట్లు-, ఆదాయ వ్యయాల్లో మిగులు వచ్చిందని ఆ మేరకు ట్రూ డౌన్ ద్వారా వినియోగదారులకు భారం తగ్గిస్తున్నట్లు- మీడియాలో కథనాలు వచ్చాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది నెలల కాలంలో విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోగా రూ15,485 కోట్లను అదనంగా సర్దుబాటు- ఛార్జీల భారాన్ని ప్రజలపై బలవంతంగా వసూలు చేస్తున్నదని తెలిపారు. ఇది కాకుండా యూనిట్‌కు ప్రతినెలా రూ.0.40 పైసలు చొప్పున సర్దుబాటు- ఛార్జీలు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ వాస్తవాలను మభ్యపరిచి ఛార్జీలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటు-న్నట్లు- ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రచారానికి పూనుకోవడం తగదని తెలిపారు. ఎపి ట్రాన్స్‌కో కోవిడ్ సమయంలో నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటు- తదితర అభివృద్ధి కార్యక్రమాలను నిలిపేసిందని, కొత్త ప్రాజెక్టు చేపట్టలేదని, దీనివల్ల అంచనాల్లో చూపిన అభివృద్ధి వ్యయం చేయలేదని తెలిపారు. దీంతో మిగులు ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ వాస్తవాలను మరుగునపరిచి కూటమి ప్రభుత్వం భారాల తగ్గింపు గురించి ఆలోచన చేస్తున్నట్లు- ప్రచారానికి దిగడం హాస్యాస్పదమని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని ఇచ్చిన హామీ పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పెంచిన సర్దుబాటు- ఛార్జీల భారాలను పూర్తిగా రద్దు చేయాలని కోరారు. ట్రాన్స్‌కోలో వచ్చిన మిగులు ద్వారా రూ.1000 కోట్లు- ట్రూడౌన్ చేసి విద్యుత్ టారిఫ్‌ను కూడా తగ్గించాలని కోరారు. వినియోగదారులు వాస్తవాలను గమనించి విద్యత్ సర్దుబాటు- ఛార్జీలు భారాలపై ఆందోళనకు సిద్ధం కావాలని, ఈ నెల 28న జగరనున్న ధర్నాలను జయప్రదం చేయాలని శ్రీనివాసరావు కోరారు.



# గమ్యం లేని జనసేన : పవనిజం టు సనాతనం వయా కమ్యూనిజం

## అసలు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వైఖరేంటి?

**అక్షరవిజేత,నెల్లూరు బ్యూరో :** ఒక దృఢమైన సంకల్పం, దృఢమైన వైఖరి లేకుండా పేరుకు తగ్గట్టు ఎటుపడితే అటు గాలిలా పయనించడమేనా పవన్ కళ్యాణ్ చేసేది. తన రాజకీయ ప్రస్థానాన్ని పరిశీలించిన అందరి నుంచి ప్రస్తుతం ఈ మాట వినిపిస్తుంది. పవనిజం అంటూ సినిమాలు, లెఫ్టిస్ట్ భావజాలంతో చెగువెరాలాంటి వారు తనకు అదర్శమూర్తులని గతంలో, పార్టీ ఆవిర్భావ సమయంలోనూ పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అటువంటిది పూర్తిగా లెఫ్ట్ టు రైట్‌కు తన వైఖరి మార్చడంతో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి.

**పదకొండు ఏళ్ల జనసేన ప్రస్థానం ఏంటి?**

11వ ఆవిర్భావ సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీకి దిశానిర్దేశం చేసిందేంటి? అధినేత పవన్ కళ్యాణ్ సందేశంపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఆవిర్భావ వేడుకకు భారీగా తరలివచ్చిన జనసైనికులకు నిరాశే ఎదురైందా? నాలుగు భాషలలో నాలుగేసి ముక్కలు మాట్లాడి బహుభాషా ప్రావిణ్యాన్ని కనబరిచిన పవన్ కళ్యాణ్ భవిష్యత్‌లో పార్టీ అడుగులేంటి? చేపట్టబోయే కార్యక్రమాలేంటన్నది చెప్పకపోవడం, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న జనసేన అధినేత కూటమిలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీల ప్రస్తావన తేకపోవడం, కనీసం వాటి అమలు ఏవిధంగా ఉన్నదన్న సంగతి చెప్పకపోవడం నిరాశ పరిచింది. తాము అధికారంలో ఉన్నామనే భావంతోనే ఆవిర్భావ సభను జయకేతన సభగా నిర్వహించారు. కానీ పార్టీ భవిష్యత్‌ను నిర్దేశించలేక పోయారన్నది విశ్లేషకుల మాట.జాతీయ పత్రికలు కూడా పవన్ వైఖరిని ఎండగట్టాయి. సనాతన ధర్మం, జాతీయ వాదం సడన్‌గా ఎందుకు పుట్టుకొచ్చాయన్న ప్రశ్నలకు పార్టీ ఆవిర్భావ సభ వేదికగా పవన్ సమాధానం ఇచ్చే ప్రయత్నం చేశారు. చిన్నతనం నుంచి ఇంట్లో రామజపం చేసేవాడినంటూ చిన్ననాటి పరిస్థితులు, నాటి అనుభవాలు, ఇంట్లో సంగతులు పవన్ చెప్పుకొచ్చారు. చెగువెరాలాంటి వారి నుంచి కూడా తాను భిన్నత్వంలో ఏకత్వం లక్షణాన్నే చూశానని, తనది మొదటి నుంచి సనాతన ధర్మమేనని తేల్చి చెప్పారు.

**అయితే, గతంలో పవన్ వివిధ సందర్భాలలో చెప్పుకొచ్చిన కమ్యూనిజం ఇప్పుడు ఎటు పోయింది?**


దానికి కారణం ఏంటనే ప్రశ్నలు ఎదురుగా బాణాలుగా దూసుకొస్తున్నాయి. ఏదైనా ఇప్పుడు పవన్ సనాతన ధర్మ సారథి, దానికే కట్టుబడతారన్నది ఆయన చెబుతున్న మాటే.

**కూటమిగానే మరో 15 ఏండ్లా?**

ఏ రాజకీయ పార్టీ అయినా తాము సొంతంగా అధికారంలోకి రావాలని కోరుకుంటుంది. ప్రస్తుతం ఇంకొక పార్టీతో భాగస్వామ్యంలో ఉన్నా, పార్టీ వేదికపై మాట్లాడేటప్పుడు భవిష్యత్తులో ఒంటరిగా గెలుస్తామని, అధికారం తమదేననే దిశలోనే అధినేత ప్రసంగాలు ఉంటాయి. నిన్నటి జనసేన పిఠాపురం సభలో అలాంటిది కనిపించలేదు. ఇంకో 15, 20 ఏళ్ల పాటు వైసీపీకి అధికారం రాదని, కూటమి రాష్ట్రాన్ని ఏలుతుందని జనసేన అధినేతతో సహా పార్టీ నాయకులు చెప్పుకొ చ్చారు.గత పార్టీ సభలలో కార్యకర్తల నుంచి సీఎం, సీఎం నినాదాలు మిన్నుముట్టాయి.ఈసారి ఆ నినాదాలు రాకుండాజాగ్రత్త పడ్డారు. కూటమి ధర్మాన్ని పాటించాలనుకు న్నారో, అధికారంలోకి వచ్చి సంవత్సరం కూడా కాలేదనుకు న్నారో కానీ, పార్టీ భవిష్యత్ ప్రణాళిక ఎక్కడా కనిపించలేదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం మరో దశాబ్దం పాటు రాష్ట్రాన్ని పాలించాలని అందుకు అనుగుణంగా పనిచేసుకు పోదామన్న భావనే జనసేనాని మాటలలో కనిపించింది. వైసీపీ నేతలపై విసుర్లు, చలోక్తులతో సాగిన పవన్ ప్రసంగంలో పార్టీ శ్రేణులు ఆశించిన విషయం మాత్రం ఏదో మిస్సయింది.





**కాపుల ఆశలు నెరవేరేనా? బీజేపీ డ్కెరెక్షన్‌లో జనసేన?**

రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని కాపు సామాజిక వర్గం ముందునుంచి ఆశ కనబరుస్తుంది. దానిని నెరవేర్చుకునేందుకు పవన్ సారథ్యంలోని జనసేనకు ఆ సామాజిక వర్గం అండగా నిలిచింది. తమ కాపు నేత పవన్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని,అప్పుడే కాపులకు రాజ్యాధికారం వచ్చినట్టని భావించారు, భావిస్తున్నారు.అయితే, పవన్ కళ్యాణ్‌లో మాత్రం ఆ భావన కనిపించడం లేదు. తొందరపాటు ఉన్న వారిని తాను కోరుకోవడం లేదని, బలమైన మనస్తత్వం దేశభక్తి ఉన్నవారు తన వెంట నడవాలని కోరుకుంటున్నానని జనసేనాని తెగేసి చెప్పారు. జాతీయ స్థాయిలో పనిచేసే విధంగా నాయకులను తీర్చిదిద్దుతానని చెప్పుకొచ్చారు.అంటే, పవన్ దేశభక్తి భావజాలం ఎటుదారితీస్తుందన్న అనుమానం కలుగుతోంది. బిజెపి జెండా మోయకున్నా కమలం ఎజెండాను జనసేనాని అమలు చేస్తున్నారు. అదే భావాలతో ముందుకెళ్తున్నారు.దక్షిణాదికి బీజేపీ కీలక ప్రతినిధిగా పవన్ కళ్యాణ్ మారతారనే వాదన బలంగా వినిపిస్తోంది. అందుకు తగ్గట్టే తమిళనాడులో డిఎంకె వ్యతిరేకిస్తున్న త్రిభాషా సూత్రాన్ని సమర్థిస్తూ, ఆ పార్టీపై విమర్శలు గుప్పించారు. దేశంలో అందరూ అన్ని భాషలు నేర్చుకోవాలని సూచించారు. వెంటనే పవన్ వ్యాఖ్యలకు సినీనటుడు ప్రకాష్ రాజ్ తనద్కెన శ్కెలిలో జవాబిచ్చారు. మాతృభాషపై తమిళులకు అభిమానం ఉండటం తప్పా అంటూ ప్రశ్నించారు. ఎంఐఎం పార్టీని, గోద్రా వంటి గత సంఘటనలను కూడా ప్రస్తావించిన పవన్ తనలోని హిందుత్వ భావజాలం ప్రదర్శిస్తూనే, కమలం హిడెన్ ఎజెండాను అమలు చేస్తున్నారా అనిపించింది.

**దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యంపై వైఖరి మారిందా?**

దక్షిణాదిపై ఉత్తరాది పెత్తనం కొనసాగుతోందా? తమిళనాడు హిందీ విషయంలో చేస్తున్న పోరాటం, డిలిమిటేషన్ పేరిట దక్షిణాది రాష్ట్రాలలో ఎంపీ సీట్ల సంఖ్యను తగ్గిస్తున్నారన్న వాదన రోజురోజుకు బలపడుతోంది. ఈ సమయంలో పిఠాపురం వేదికగా పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి. గతంలో దక్షిణాదిపై ఉత్తరాది పెత్తనం కొనసాగుతోందంటూ జనసేనాని చేసిన ఘాటు వ్యాఖ్యలు, హెచ్చరికలు ఇప్పుడు అందరూ గుర్తుకు తెచ్చుకుంటున్నారు.ఉత్తరాదికి చెందిన ఐఏఎస్ ఆఫీసర్‌ను టీటీడీ ఈవోగా చేసి తెలుగు ఐఏఎస్‌లను అవమాన పరిచారంటూ ఆగ్రహంతో ఊగిపోయిన పవన్, అప్పట్లో ఉత్తరాది ఆధిపత్యంపై పోరాటం చేస్తామని ప్రకటించారు. మరి ఇప్పుడు ఉత్తరాది, దక్షిణాది అంతర్యం ఏమిటని, దేశమంతా ఒకటేనని చెప్పడం, మాటలతో ఊగిపోవడం చూస్తుంటే జనసేనకి ఒక సిద్ధాంతం ఉందా.ఊసరవెల్లిలా తన అభిప్రాయాలను పవన్ మార్చేసుకుంటుంటే పార్టీ పరిస్థితి భవిష్యత్ ఏంటన్న ప్రశ్నలు ఎదురవుతున్నాయి.2009లో జనసేనను స్థాపించినప్పటి పవన్ కళ్యాణ్, నాటి భావజాలం 2014 ఎన్నికల నాటికి మారిపోయాయి. 2019 ఎన్నికల్లో మరోమలుపు తిరిగి కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకున్నారు. ఒంటరి పోరుతో దిమ్మతిరిగిన ఆ ఫలితాలతో మళ్లీ తన వైఖరిలో మార్పు తెచ్చుకున్నారు. వామపక్ష భావజాలం నుంచి పూర్తిగా బిజెపి భావజాలంలోకి మారిపోయి ఆ పార్టీతో పొత్తన్నారు. ప్రస్తుతం కూటమితో పార్టీకి అధికారం కూడా తోడ్కెనా, జనసేన పార్టీని అధినేత పవన్ ఎటు తీసుకెళు తున్నారు. పార్టీ సిద్ధాంతాలేమిటనే ప్రశ్నలకు పవనే జవాబు చెప్పాలి. లేకుంటే ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా తన వైఖరి మార్చుకున్నానని అయినా స్పష్టంచేయాలి

**పిఠాపురంలో గెలుపు ఎవరివల్ల..?**

పిఠాపురాన్ని పవన్ కళ్యాణ్ తన అడ్డాగా మార్చుకున్నారు. చంద్రబాబుకు కుప్పం, జగన్‌కు పులివెందులలా ఇప్పుడు పిఠాపురం పవన్ సొంతం, ఇదీ ఇప్పుడు జనసైనికుల మాట. జనసేన ఆవిర్భావ సభలో పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపుపై ఆ పార్టీ నేత పవన్ సోదరుడు నాగబాబు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. పవన్ కళ్యాణ్‌ను పిఠాపురం ప్రజలే గెలిపించుకున్నారని, ఎవరైనా పవన్‌ను తామే గెలిపించామని చెప్పుకుంటే వారి ఖర్మ అంటూ నాగబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇవన్నీ పరోక్షంగా తెలుగుదేశం పిఠాపురం సీనియర్ నేత వర్మను ఉద్దేశించి చేసినవని అందరూ టక్కున చెబుతున్నారు.మరి గతంలో తన గెలుపులో వర్మ పాత్ర ఎనలేనిదంటూ పవన్ కళ్యాణ్ ఎందుకు సన్మానించారని వర్మ మద్దతుదారులు ప్రశ్నిస్తున్నారు. పవన్ కోసం పొత్తు ధర్మం పాటించి వర్మ తన సీటును త్యాగం చేసిన విషయాన్ని ప్రత్యర్థులు గుర్తుచేస్తున్నారు. కూటమి వల్లే పవన్ గెలిచారన్నది నిజం. పవన్ చెప్పినట్టుగానే కూటమి కట్టడం ద్వారా జనసేన బలపడటం, తెలుగుదేశం పార్టీని బతికించడం కూడా నిజం. ఏదిఏమైనా జనసేన భవిష్యత్ కార్యాచరణ ఏంటన్నది. దిశానిర్దేశం చేయకుండా పార్టీ ఆవిర్భావ సభ ముగించడం మాత్రం లోటును మిగిలిస్తోంది. అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది....

# భూగర్భజలాల పెంపుదలలో ఐటీసీ ప్రముఖ పాత్ర

**చెక్ డ్యామ్ లు,కుంటలు, కాలువలతో మెట్ట రైతులకు మేలు చేకూరింది. ఐటీసీ సంస్థకు మెట్ట ప్రాంత రైతులు రుణపడి ఉంటారు.**



**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండలంలో మెట్ట పైరులైన పొగాకు, మినుము, కంది లాంటి వర్షాదార పంటలను సాగుచేసుకొని జీవిస్తున్న రైతులకు ఐటీసీ సంస్థ వెలుగులు నింపిందనే చెప్పుకోవచ్చు. అందుకు ఉదాహరణ గా పల్లెలలోని పొలాల పరిసర ప్రాంతాలలో చెక్ డ్యామ్ లైతేనేమి.. నీటి నిల్వ కుంటలు ఏర్పాటుచేసి వర్షాకాలం పడ్డ ప్రతి చినుకుని దోసిట్లో నింపినట్లుగా చెక్ డ్యాములు,నీటి కుంటలలో నిల్వచేసి తద్వారా ఆ నీటిని మెట్ట ప్రాంత రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారని ఐటీసీకి మెట్ట ప్రాంత రైతులు అన్నివేళలా రుణపడి ఉంటారని సోమవారం నాడు ఖాదర్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐటీసీ ఏర్పాటు చేసిన సమావేశం లో తెలిపారు. ఈ సమావేశంలో ఐటీసీ ఇంపాక్ట్ సిబ్బంది అగ్నివేష్, పీసీ ధనుంజయ్,టీడీపీ నాయకులు అన్నవరపు నారాయణ రెడ్డి,సర్పంచ్ అన్నవరపు కృష్ణా రెడ్డి,సెర్ప్ సిబ్బంది రాజశేఖరరెడ్డి,ధనుంజయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణం నడుమ పదవ తరగతి పరీక్షలు..

**పరీక్ష కేంద్రాలను పరిశీలించిన చేసిన స్థానిక అధికారులు**



**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** సోమవారం నాడు మర్రిపాడు మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాలలో ప్రశాంత వాతావరణం నడుమ పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ రెండు పరీక్ష కేంద్రాలను స్థానిక అధికారులైన తహసీల్దార్ అనీల్ కుమార్ యాదవ్, సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసరావు, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంఈఓ ధనలక్ష్మి, మండల వైద్యాధికారి గోపీనాథ్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థిని విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు తగు సమయానికి వచ్చి ఎటువంటి మౌలిక వసతులకు ఇబ్బంది పడకుండా పరీక్షలు వ్రాసి ఉత్తమ ఫలితాలను అధిరోహించాలని విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

# ఘనంగా అన్న సమారాధన







**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:**(తాడేపల్లిగూడెం) పట్టణంలోని తాలూకా ఆఫీస్ వద్ద ఉన్న ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద శివరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం అన్న సమారాధన నిర్వహించారు. పట్టణ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ నిర్మాణదాత సిహెచ్ అన్నవరం మాట్లాడుతూ అన్న సమారాధనకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రేపే ఉచిత వైద్య శిబిరం

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** (తాడేపల్లిగూడెం) స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తనయుడు జనసేన యువనేత రాజేష్ జన్మదిన సందర్భంగా తాడేపల్లిగూడెం మండలం కడియద్ద రామాలయం వద్ద బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జనసేన పట్టణ నాయకులు నీ లపాల దినేష్ తెలియజేశారు. ఆకాశం హాస్పిటల్స్ వారి సహకారంతో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల ప్రముఖ వైద్యులు గౌరీ శంకర్ రెడ్డి, టీ పీఎస్ ప్రసాద్, కే సునీల్ వైద్య పరీక్షలు నిర్వహిస్తారు అన్నారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా పట్టణంలోని వీకర్స్ కాలనీలో కూడా చైతన్య ఎమర్జెన్సీ హాస్పటల్ సహకారంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు.

# గంజాయి ముఠా అరెస్ట్

**కాలేజీ యువకులు విద్యార్థులు టార్గెట్గా గంజాయి విక్రయం**
**9 మంది నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**
**సుమారుగా రెండు కిలోల గంజాయి స్వాధీనం**
**గంజాయి మీద ఉక్కుపాదం మోపుతున్న మంగళగిరి గ్రామీణ పోలీసులు**
**మంగళగిరి గ్రామీణ సిఐ శ్రీనివాసరావు**
**మంగళగిరి గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్**





**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:**గంజాయి విక్రయించిన సేవించిన చట్ట ప్రకారం కట్టిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరసగా మూడు కేసులు నమోదు అయితే పీడీ యక్ట్ లు నమోదు చేయడం జరుగుతుందని మంగళగిరి గ్రామీణ సీఐ వై శ్రీనివాసరావు,గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరించారు.మంగళగిరి మండల పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ముఠా సభ్యులను మంగళగిరి గ్రామీణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ సీఐ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ మంగళగిరి మండలం కాజా గ్రామానికి చెందిన యువకులు గత కొంతకాలంగా గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందిన మేరకు పోలీసులు టీములుగా ఏర్పడి కాజా గ్రామంలో నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కాజా గ్రామ పరిధిలోని నంబూరు కెనాల్ వద్ద యువకులు గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ మరియు పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని యువకులను అదుపులోకి తీసుకున్నారని ఆయన తెలిపారు. పదిమంది యువకులలో ఒక యువకుడు పరారవ్వగా 9 మందిని స్టేషన్కు తరలించి వారి వద్ద నుంచి సుమారుగా 95 వేల విలువ కలిగిన ఒక కేజీ 900 గ్రాముల గంజాయిని, ఒక స్కూటీని స్వాధీన పరుచుకున్నట్లు ఆయన తెలిపారు. ఒరిస్సా రాష్ట్రంలోని ఇచ్ఛాపురం కొండ ప్రాంతాలకు వెళ్లి అక్కడ నుంచి చిలకలపూడి భాను ప్రసాద్ అనే వ్యక్తి గంజాయిని తీసుకువచ్చి చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి చుట్టుపక్కల ప్రాంతాలలో 20 గ్రాముల బరువున్న ప్యాకెట్ను అమ్ముతున్నాడని ఆయన తెలియజేశారు. ఒక ముఠాగా ఏర్పడి గంజాయి విక్రయాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీరి లో కొంతమంది పై చట్టంలో కొన్ని కేసులు ఉన్నట్లు ఆయన తెలిపారు. యువకులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తులోడి శ్యామ్,సిహెచ్ శేఖర్ బాబు, చలమారావు, సాగర్ బాబు, రాము, వేమన్న కుమార్, సురేష్, పాల్గొన్నారు.

## ఈ నిర్మాణం పై ఎందుకు అంత ప్రేమ

**"జివిఎంసి నుంచి జీతం**
**"నిర్మాణదారుడి నుండి ప్రోత్సాహం**



**అక్షరవిజేత విశాఖ బ్యూరో:**అదొక అక్రమనిర్మాణం, అనుమతులు లేని అదనపు అంతస్తు,జివిఎంసి నుండి జీతభత్యాలు తీసుకుంటున్న ప్లానింగ్ సిబ్బందిని ప్రోత్సహిస్తున్న నిర్మాణ దారుడు, ప్రతిఫలంగా నిర్మాణ దారునికి కొమ్ము కాస్తున్న ప్లానింగ్ సిబ్బంది,ఈ తతంగమంతా జివిఎం సి లో జోన్ 5 పరిది 104 ఏరియా లక్ష్మి నరసింహ థియోటర్ వెనుక బాపూజీ నగర్,తిరుమల బాలాజీ నికుంజు ఎదురుగానె జరుగుతుంది,స్తానికుల పిర్యాదు మేరకు స్పందించిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది చిన్న కన్నం పెట్టి మమ అనిపించటంతొ నిర్మాణదారునికి భయమన్నదె లేకుండా పోయింది,ప్లానింగ్ అధికారులు జివిఎంసి నుండి జీతభత్యాలు తీసుకుంటూ నిర్మాణదా రునికి కొమ్ము కాస్తున్నారు,ఈ నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ సిబ్బంది కి ఎందుకు అంత ప్రేమ అంటూ స్తానికులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు,ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించి ఆ అదనపు అంతస్తుపై తగుచర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు



**అక్షర విజేత దేవరపల్లి** :తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంలో ఐదు పరీక్ష కేంద్రాల్లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు 1132 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. దేవరపల్లిలోని పరీక్షా కేంద్రాలను మండల తాసిల్దార్ శ్రీనివాసరావు విద్యాశాఖ అధికారి మాణిక్యం తిరుమల దాసు పరిశీలించారు.

## ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్ మార్కెట్ ప్రారంభించిన శాసనసభ్యులు కృష్ణ ప్రసాదు





**అక్షర విజేత మైలవరం ప్రతినిధి:**ఎన్టీఆర్ జిల్లా, కొండపల్లి మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ 1 ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్ మార్కెట్ ను, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు. సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. ఇక్కడ దుకాణం ఏర్పాటు చేసిన యాజమాన్యానికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలకు సరసమైన ధరలకు తాజా పండ్లు, కూరగాయలు విక్రయించాలని వారికి సూచించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయ గణపతి ఆలయంలో జ్ఞాన సరస్వతి హోమం..



**అక్షరవిజేత,భీమవరం** :పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని జ్ఞాన సరస్వతి హోమం నిర్వహించారు. సోమవారం భీమవరం మెంటేవారి తోట లోని విజయ గణపతి ఆలయంలో ఆలయ అభివృద్ధి ఆధ్వర్యంలో గొల్లవెల్లి శ్యామ్ వెంకట త్రియాన్ష్, భక్తులు, రవీంద్ర భారతీ స్కూల్ విద్యార్థులతో సంప్రదాయ బద్దంగా వేద మంత్రాలతో జ్ఞాన సరస్వతి హోమం, మేధ శక్తి హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు అందించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## నిర్మలగిరి మేరీ మాత ఉత్సవాల్లో పాల్గొని తల్లి దీవెనలు పొందాలి

**ఏలూరు పీఠాధిపతి బిషప్ డాక్టర్ పొలిమేర జయ రావు**



**అక్షర విజేత, దేవరపల్లి:**దేవరపల్లి :మండలం లోని గౌరీపట్నంలో కొలువైవున్న నిర్మలగిరి మేరీమాత వార్షిక మహోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేయడమైనదని ఏలూరు పీఠాధిపతి రెవ.డా.జయరావు పొలిమేర తెలియజేశారు.పుణ్యక్షేత్రంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ అఖండ దేవాలయ ప్రతిష్ట జరిగి 25 సం.పూర్తయిన సందర్భంగా నేటి రజితోత్సవ వేడుకలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ క్రమంలో విశేషించి మార్చి 22,23,24,25,తేదీలలో జరగనున్న విశేష దివ్య బలిపూజలు,పవిత్రాత్మ స్వస్థత ప్రార్ధనలలో పలువురు పీఠాధిపతులు పాల్గొననున్నారని,అలాగే ప్రతిరోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అదే విధంగా ఈ వేడుకలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా మంచినీరు,మజ్జిగ అందుబాటులో ఉంచడం జరుగుతోందని,నిత్యం సుమారు 200 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా భక్తులకు సేవలందిస్తారని,అలాగే సిసి కెమెరాల పర్యవేక్షణలో పలువురు పోలీసు అధికారులు భక్తులకు రక్షణ కల్పించనున్నారని,వివిధ ప్రదేశాల నుండి క్షేత్రానికి ఆర్టీసీ ప్రత్యేకబస్సులు నడపనున్నదని తెలిపారు.ఈ క్రమంలో విశేష సంఖ్యలో భక్తులు ఈ ఉత్సవాలలో పాల్గొని మరియమాత మధ్యస్థ ప్రార్ధనా వేడుకల ద్వారా క్రీస్తు ప్రభువు దీవెనలు, ఆరోగ్య ఐశ్వర్యాలు, ఆయుష్షు,ఆనందం పొందాలని కోరారు.ఈ సమావేశంలో పలువురు పీఠాధిపతులు,పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఎస్.జాన్ పీటర్,వికార్ జనరల్ రెవ.డా.పి.బాల, అన్నదాన కంట్రాక్టర్ కళ్ళే నాగేశ్వంరావు తదితర ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ను అభినందించిన జనసేన నేత

**గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జి డి సువర్ణరాజు**



**అక్షర విజేత, దేవరపల్లి:**రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ నూతన విసి గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన గోపాలపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ డి సువర్ణ రాజు బీహెచ్ఎస్ఆర్ అండ్ వి ఎల్ డిగ్రీశాల ప్రిన్సిపల్ బీడీఎన్ కుమార్,అధ్యాపక సిబ్బంది,జువాలజీ అధ్యాపకులు వెంకట్రావు కామర్స్ అధ్యాపకులు సత్య, సూపరింటెండెంట్ మోహన్ రావు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు .ఆ సందర్భంగా విసి ప్రసన్న శ్రీ కాలేజీ గురించి కోర్సులు వివరాలు స్టాఫ్ వివరాలు మరియు కళాశాల యొక్క మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మంచి నాణ్యత ప్రమాణం కలిగిన విద్యను అందించాలని అన్నారు అలాగే భవిష్యత్తులో కళాశాల అభివృద్ధికి ఏ నా వంతు పూర్తి సహకారం అందిస్తానని విసి హామీ ఇచ్చారు. కాలేజీని మంచి క్రమశిక్షణతో విద్యార్థుల్ని భావి భారత పౌరులుగా తీర్చదిద్దడం లో భాగంగా మీ వంతు కృషి చేయండి అని కాలేజ్ ప్రిన్సిపల్ ని కోరారు.కళాశాలను ఒకసారి సందర్శించాలని విసిని డి సువర్ణ రాజు కోరారు.

## ఘనంగా కొల్లూరి దుర్గ ప్రసాద్ మూడవ వర్ధంతి వేడుకలు



**అక్షర విజేత జీలుగుమిల్లి:** కొల్లూరి దుర్గ ప్రసాద్ మూడవ వర్ధంతి సందర్భంగా ఆయనకు కుటుంబ సభ్యులు కొల్లూరి అబిమానులు జీలుగుమిల్లి టీ నర్సాపురం జంగారెడ్డిగూడెం మండలాలకు చెందిన యువకులు ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం కొల్లూరి దుర్గ ప్రసాద్ మూడో వర్ధంతిని పురస్కరించుకొని జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం కొల్లూరు గెస్ట్ హౌస్ నందు వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ ఉపసర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి మాట్లాడుతూ మరణం అనేది మనిషికి ఏదో ఒక రోజు ఉంటుంది అని ఆ మరణం మంచి మనుషులకు ఒక రోజు ముందుగా వస్తుందని ప్రసాద్ మరణం కుటుంబానికి తీరని లోటని తండ్రి కొల్లూరి రాంబాబు తన జీవితంలో అనేకమందికి సహాయం చేయడం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, అనే భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సహాయం చేయడం కుటుంబ ఆర్థిక పరిస్థితులను గమనించి ఆర్థికంగా ఆదుకోవడం ఇవే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు అభిమానులకు పిలిస్తే పలికే వ్యక్తిగా ముందుకు నడవడం నడిపించడం కొల్లూరి రాంబాబు కున్న మంచి లక్షణం అని ఈరోజు తన కుమారుడు వర్ధంతి వేడుకలలో ఈ మూడు మండలాలలో ఉన్న యువకులకు వస్త్ర దానం చేయడం చాలా గొప్ప కార్యక్రమమని ప్రసాద్ మరణించడం చాలా బాధాకరమని అన్నారు. అనంతరం కొల్లూరి రాంబాబు కుటుంబ సభ్యులు సహచర నాయకుల సమక్షంలో వారి చేతుల మీదుగా టీ నర్సాపురం,జీలుగుమిల్లి జంగారెడ్డిగూడెం, మండలాలకు చెందిన పెండ్లి కానీ 150 మంది యువకులకు వస్త్ర దానం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల చౌదర్ రెడ్డి, పైడిమర్ల జగన్ మోహన్ రెడ్డి, దుర్గా రెడ్డి, కుమ్మరపల్లి ప్రకాశం, పిల్ల గొల్ల శ్రీను, డాక్టర్ చక్రవర్తి, నవాబ్ ఖాన్, గుర్రాల సురేష్, కొండపల్లి రామారావు, కొండపల్లి రమేష్, పోలవరం వైసీపీ నాయకులు నాగరాజు కొల్లూరు కుటుంబ సభ్యులు అభిమానులు యువకులు తదితరులు పాల్గొని కొల్లూరు ప్రసాద్ కు ఘనంగా నివాళులర్పించారు.

## అంధ విద్యార్థినికి అండగా ఉపాధ్యాయుడు ( కొండబాబు)





**అక్షర విజేత కోటనందూరు:**కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం సేవా భావం గల ఉపాధ్యాయుడు దాడి కొండబాబు మాస్టారు. ఒక అంధ విద్యార్థినికి చదువు పూర్తయి ఉద్యోగం సాధించేవరకు ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చాడు. కోటనందూరు మండలం,బిళ్లనందూరు గ్రామంలో గల ఎంపియుపి ప్రభుత్వ పాఠశాలలో కె వెంకట కుసుమా దేవి 8వ తరగతి చదువుతుంది. బంగారయ్యపేట గ్రామానికి చెందిన ఆ విద్యార్థిని పుట్టుకతోనే ఒక అంధురాలు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న దాడి కొండబాబు మాస్టారు డిప్యూటేషన్ పై బిళ్ళందరూ ఎంపీయుపి స్కూల్కి వెళ్లారు. అక్కడ ఒక అంధ విద్యార్థినినీ గుర్తించి ఉన్నత చదువులు చదివించి ఉద్యోగం సాధించేవరకు ఆర్థిక సహాయంచేసి అండగా నిలుస్తానని తెలియజేశారు. అందులో భాగంగా బ్రెయిలీ లిపి నేర్చుకోవడానికి కావలసిన బ్రెయిలీ స్లేట్, స్టైలిష్ మెటీరియల్ అందించారు. కోటనందూరు నాన్ భవిత కేంద్ర సిబ్బంది నారాయణరావు మరియు కొంత మంది నిపుణుల సహకారంతో కొండబాబు మాస్టారు తన బోధన బాధ్యతలను నిర్వర్తిస్తూ అధనముగా అంధ విద్యార్థినికి అవసరమైన ముఖ్య అంశాలను బ్రెయిలీ లిపిలో బోధిస్తున్నారు. ఆ అంధ విద్యార్థిని విద్యాభివృద్ధికి భరోసాగా నిలిచిన కొండబాబు మాస్టారు నీ స్థానిక ఎంఈఓ లు ఏవీఎస్ శ్రీనివాసరావు, వేంకట రామ శేఖర్ స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజలు అభినందించారు.

## ఆలిండియా స్థాయిలో టెన్నిస్ పోటీలు నిర్వహణ అభినందనీయం...







**35 నుంచి 750 డబుల్స్ విభాగల్లో పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు...**



**అక్షరవిజేత,భీమవరం :** చిన్న పాక కింద మొదలై .. నేడు జాతీయస్థాయి అంత ర్జాతీయ స్థాయికి కాస్మో క్లబ్ ఎదిగిందని, క్రీడలను ప్రోత్స హించాలనే లక్ష్యంతో భీమ వరం కాస్మోపాలిటన్ క్లబ్ లో జాతీయస్థాయి టెన్నిస్ వంటి పోటీలు నిర్వహిస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. ఆలిండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీలను ఎమ్మెల్యే అంజి బాబు ప్రారంభించారు. 1982లో క్లబ్ ఏర్పడిన నాటి నుంచి జాతీయస్థాయి పోటీలు నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని, పోటీల నిర్వహణకు క్లబ్ సభ్యులతో పాటు,కొంత మంది దాతలు సహాయ సహకారాలు అందిస్తున్నారని రానున్న రోజుల్లో మరిన్ని పోటీలు నిర్వహించా లని అన్నారు. క్లబ్ అధ్యక్షులు అల్లూరి పద్మరాజు, పీవీ రామరాజు కార్యదర్శి వివిఎస్ వర్మ, యుఆర్ పిఆర్ వర్మ మాట్లాడుతూ మెన్స్ డబుల్స్ 35,45,55, 65,70,75 విభాగాల్లో పోటీలు జరుగుతా యని, 21న ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

# న్యాయవాది వల్లభనేని నానికి జాతీయ స్థాయి ఎక్స్ లెన్స్ అవార్డు

### సేవకు తగిన గుర్తింపు వచ్చిందంటూ పలువురి అభినందనలు



**అక్షర విజేత మైలవరం ప్రతినిధి :** ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నంకు చెందిన వల్లభనేని నాగపవన్ కుమార్ (నాని)ని జాతీయ స్థాయి ఎక్స్ లెన్స్ అవార్డు వరించింది. ప్రముఖ సినీ నటులు సుమన్, బానుచందర్‌ల చేతుల మీదుగా ఈ నెల 16న విశాఖలో జరిగిన ఓ కార్యక్రమంలో బాగంగా వల్లభనేని నాగపవన్ కుమార్ (నాని) కు ఎక్స్ లెన్స్ అవార్డును అందజేశారు. గతంలో మేమున్నాం అంటూ కొందరు స్నేహితులతో కలిసి ఓ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలలో ప్రజలకు సేవలందించిన వల్లభనేని నాగపవన్ కుమార్ నానిగా అందరికీ సుపరిచతమే. వృత్తిపరంగా న్యాయదిగా, బెజవాడ బార్ అసోసియేషన్ న్యావాదుల పరిరక్షణ కమిటీ సభ్యులుగా ఉన్న ఆయన ఎన్నికల చట్టాల అమలు కోసం, అవినీతికి వ్యతిరేకంగాను, మానవ హక్కుల పరిరక్షణ కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారు. ఎన్నికల చట్టాలలో ఉన్న లొసుగులను బట్టబయలు చేసేందుకుగాను ఆయన పలుమార్లు స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. స్థానికంగా పలువురు న్యాయవాదులతో కలిసి కరోనా సమయంలో కూడా ఎంతగానో సేవలందించారు. ఇటీవల వచ్చిన కృష్ణా నది వరద ప్రభావిత ప్రాంతాలలో సైతం విస్తృతంగా పర్యటించి సోనూ సూద్ లాంటి దాతల సహకారంతో అవరసతలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందించారు. వల్లభనేని నాగపవన్ కుమార్ (నాని) కి సిటిజెన్ ఫోర్స్ అనే స్వచ్ఛంద సంస్థ, ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థతో కలిసి దేశవ్యాప్తంగా సేవా నిరతి కలిగిన దేశవ్యాప్తంగా 50మందిని సమాజంలో ప్రజలకు స్వచ్ఛందంగా సేవలందిస్తున్న వారిని గుర్తించి వారికి జాతీయ స్థాయి ఎక్స్ లెన్స్ అవార్డులను అందజేశారు. అందులో ఆంధ్రప్రదేశ్ నుండి నలుగురు ఎంపిక కాగా వారిలో ప్రథమ స్థానంలో వల్లభనేని నాని ఉండడం విశేషం. బాగంగా ఇబ్రహీంపట్నానికి చెందిన వల్లభనేని నాగపవన్ కుమార్ (నాని)కి ఈ జాతీయ స్థాయి ఎక్స్ లెన్స్ అవార్డు రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖ న్యాయవాది, బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు, ప్రొటెక్షన్ కమిటీ కమిటీ సభ్యులు పరగటి రవీంద్రబాబు, సయ్యద్ మస్తాన్ వలి, ప్రముఖ న్యాయవాది మల్లెపు నరేష్, ఎపిసిసి మానవ హక్కుల రాష్ట్ర చైర్మన్ మన్నం రాజశేఖర్, కారంపూడి పౌండేషన్ చైర్మన్ కారంపూడి విజయ్ పాల్, జల్లి కానుక, వంగపూరి హరిబాబు, ఎం.రేవతి, జ్ఞాపిక, సుకన్య, బానుప్రకాష్ తదితరులు వల్లభనేని నాగపవన్ కుమార్ (నాని)కి అభినందనలు తెలిపారు.

# పాత కొట్టాం గ్రామంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ కు విన్నవించిన ప్రభుత్వ విప్ దివ్య



**అక్షర విజేత కోటనందూరు:** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం, పాత కొట్టాం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు. ఇవాళ(సోమవారం )అసెంబ్లీలో మంత్రి లోకేష్ కు ప్రతిపాదిత లేఖను అందజేసిన యనమల దివ్య పాత కొట్టాం లో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపానలకు కార్యరూపం ఇవ్వాలని ఆమె కోరారు. వ్యవసాయ ఆధారిత గ్రామాలయిన పాత కొట్టాం, కొత్త కొట్టాం, లక్ష్మీదేవి పేట,అల్లిపూడి, కేఈ చిన్నయ్యపాలెం పూర్తిగా వెనుకబడిన ప్రాంతాలని,ఈ గ్రామాలతో పాటు అనకాపల్లి జిల్లా, నాతవరం మండలానికి చెందిన మరో అయిదారు గ్రామాల విద్యార్థుల కోసం పాత కొట్టాం లో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయవల్సిన అవసరాన్ని యనమల దివ్య మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. ఇదే ప్రతిపాదన 2016లోనే ప్రభుత్వంముందు ఉన్నప్పటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. ప్రతి ఏడాది 700 నుంచి 800 మంది విద్యార్థినీవిద్యార్థులు టెన్త్ ఉత్తీర్ణత సాధిస్తుంటారని, అయితే ఆర్థిక స్థోమత లేని గ్రామీణ విద్యార్థులు డ్రాప్ అవుట్స్‌గా మిగిలిపోతున్న విషయాన్ని యనమల దివ్య మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. అందుచేత పాత కొట్టాం లో జూనియర్ కాలేజ్ ఏర్పాటుకు సంబందించిన ఎస్టిమేట్స్,ప్రతిపాదనలతో కూడిన లేఖను మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కు అందజేశారు.

# గ్రామాల్లో డయేరియా కలకలం కలక్టర్, ఎమ్మెల్యే పర్యటన






**గోపాలపురం అక్షర విజేత:** డయేరియా తీవ్రత వాతావరణ మార్పులు వడగాలులు నేపథ్యంగా ప్రాథమిక అంచనా! పూర్తి స్థాయిలో కేసు స్టడీ చేసేందుకు 10 ప్రత్యేక బృందాలు క్షేత్ర స్థాయిలో పరిశీలన.ఒకే ప్రాంతంలో కాకుండా చెల్లాచెదురుగా అక్కడక్కడ ఆరు ఏడు గ్రామాల్లో కేసులు నమోదు.ఇప్పటికే 20 మందినీ డిశ్చార్జి చేశాంతొమ్మిది మందికి వైద్యం అందిస్తున్నాం... పరిస్థితి అందుపులో ఉంది.వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. గ్రామాల్లో వాటర్ స్టోరేజ్ ట్యాంకుల క్లోరినేషన్.పరిస్థితి పూర్తి స్థాయిలో అదుపులోకి వొచ్చే వరకూ క్షేత్ర స్థాయిలో అధికారులు అందుబాటులో. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి .ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు గోపాలపురం, ఆంధ్రప్రభ బీమండలం పరిధిలో డయేరియా కేసులు అదుపులో ఉన్నాయని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, క్షేత్రస్థాయిలో తగిన వైద్య బృందాలను అందుబాటులో ఉంచి ఇంటింటి సర్వే చేపట్టడం జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలిపారు.సోమవారం మండలంలో గోపాలపురం, పెద్ద గూడెం తదితర గ్రామాల్లో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు, ఆర్డీవో రాణి సుస్మిత,డి ఎమ్ హెచ్ వో డా కె వెంకటేశ్వర రావు, డిసిహెచ్ఎస్ డా ఎన్పి పద్మశ్రీ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ బీవీ గిరి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి శాంతామణి,ఇతర వైద్య ఆరోగ్య, రెవెన్యు, ఆర్డబ్ల్యూఎస్,పంచాయతి రాజ్, శాఖల జిల్లా స్థాయి అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ,వాతావరణ పరిస్థితులు మార్పులు ఎక్కువ ఉష్ణోగ్రత వేడి తదితర కారణాలతో గోపాలపురం మండల పరిధిలో పలు గ్రామాల్లో పలు చోట్ల నివసించే నివాసితులు డయేరియా బారిన పడిన వారికిచికిత్స అందిస్తున్నారు. 25 మంది చికిత్స





పొందగా, 20 మంది ని డిశ్చార్జ్ చేశామన్నారు. సోమవారం నాలుగు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. హాస్పటల్లో 9 మంది చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. అనుమానస్పద దయారియా కేసులను గుర్తించేందుకు ఇంటింటి సర్వేను చేపడు తున్నట్లు తెలిపారు. డయేరియా ప్రభలడానికి కు గల కారణా లను తెలుసుకోవడం జరుగుతుందని వారి రక్త నమూనాను , స్టూల్ నమూనాలని ల్యాబ్‌లకు పంపి పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. వివిధ వైద్య బృందాలు ఇంటింటి సర్వే చేపట్టి డయేరియా తీవ్రత ను అంచనా వేస్తున్నట్లు తెలిపారు. అక్కడ అక్కడ సులు నమోదు అవ్వడం తమ దృష్టికి వచ్చిందని ప్రస్తుతం పరిస్థితి పూర్తి అదుపులో ఉందన్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో వాటర్ ట్యాంకులు స్టోరేజ్ ప్రాంతాలను క్లోరినేషన్ చేశామని, సోమవారం మరో దఫా క్లోరినేషన్ చేయించామ న్నారు. ప్రజలకు అవసరమైన ఓ ఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచామన్నారు. ఇంతే ఎక్కువ స్థాయిలో డయేరియా కేసు నమోదు పై మూల కారణం తెలుసుకునే దిశగా జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటుందని కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు.గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు పాత్రికేయులతో మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని అంచనావేయడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి మెరుగైన వైద్య చికిత్స అందించేలాగా తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎండలు తీవ్రత పొగాకు సాగు నేపథ్యం తదితర కారణాలవల్ల ప్రజలు డయేరియా కు గురైనట్లు ప్రాథమిక రావడం జరిగింది అన్నారు. డయోరియా రావడంపై పూర్తిస్థాయిలో తగు కారణాలను తెలుసుకునేందుకు అధికారులు బృందం నమూనాలను సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇందుకోసం పది వైద్య బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల పరిధిలోని గోపాలపురం , పెద్దగూడెం, ఉప్పర గూడెం,పెద్దాపురం,వెళ్ల చింతలగూడెం, చిట్యాల , అన్న దేవరపేట గ్రామాలలో ఈ డయేరియా కేసులు నమోదయ్యాయి అని పేర్కొన్నారు.ప్రస్తుతం 9 మంది వైద్య సేవలు పొందుతున్నారని వారితో మాట్లాడటం జరిగిందని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. నీటి కాలుష్యం,భూగర్భ జలాల కాలుష్యం, శాంపిల్స్ టెస్ట్ చేసి వాస్తవ వివరాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పరిస్థితి అదుపులోకి వచ్చేవరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండి వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే వెంకట రాజు తెలిపారు.

# స్వయంకృషితో మరొక పురస్కారాన్ని అందుకున్న కండక్టర్ ప్రసాద్



**అక్షర విజేత:** గోపాలపురం అక్షర విజేత, విశాలాక్షి సాహిత్య మాసపత్రిక నిర్వహించిన మినీ కథల పోటీలో ప్రసాదరావు రాసిన 'మానవ మృగం' కథ బహుమతికి ఎంపికైంది.ఆదివారం నెల్లూరులోని టౌన్ హాల్ లో జరిగిన సన్మాన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా కౌలూరి ప్రసాదరావుకి ఘన సత్కారం చేశారు.కన్నుల పండువుగా జరిగిన ఈ కార్యక్రమానికి శ్రీ అమరావతి కృష్ణారెడ్డి అధ్యక్షతన సన్మాన సభ నిర్వహించారు. విశిష్ట అతిథిగా మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరి డాక్టర్. ఎ.విద్యాసాగర్ పాల్గొన్నారు.ప్రత్యేక అతిథిగా కవి, రచయిత శ్రీ ఎం.వి.రామిరెడ్డి పాల్గొని విశాలాక్షి తరపున పబ్లిషర్ క్రోసూరు రత్నం ,ఎడిటర్ ఈతకోట సుబ్బారావు మూడు విభాగాల్లో బహుమతులు ప్రకటించారు. జడపల్లె పెంచలయ్య, సుబ్బమ్మ స్మారక కథల పోటీ,సి.వి.ఎస్.మహేశ్వర్ స్మారక మినీకథల, కవితల పోటీ,కొమర్రాజు వెంకట మోహనరావు, పద్మావతి గార్ల స్మారక కథల పోటీల విజేతలు పురస్కారాలు అందుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం, వేళ్ళచింతల గూడెం గ్రామానికి చెందిన డాక్టర్ కౌలూరి ప్రసాదరావు, జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపోలో కండక్టరుగా పనిచేస్తున్న విషయం విదితమేతన ఉద్యోగవృతి ధర్మం నిర్వర్తిస్తూనే,ప్రవృత్తులైన సాహిత్యమూ,చదరంగంలో విశేష కృషి చేస్తున్న ప్రసాదరావుపై గ్రామస్థులు, సహోద్యోగులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.మరిన్ని అవార్డులు, సన్మానాలతో ఉన్నత శిఖరాలని అధిరోహించాలని అభినందనలు తెలిపారు.

# మన భూమి మనుగడ మన చేతుల్లోనే .. పట్టాభిరామయ్య




**అక్షరవిజేత,భీమవరం :** మన భూమి మనుగడ మన చేతుల్లోనే ఉందని, ప్లాస్టిక్ తగ్గిద్దామని వివిఎస్ కే కళాశాల సెక్రటరీ వబిలిశెట్టి పట్టాభిరామయ్య అన్నారు. భీమవరం పురపాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమాన్ని వి ఎస్ కె కళాశాలలో నిర్వహించారు.పట్టాభిరామయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకుందామని, పచ్చదనాన్ని పెంచి భూమి ఆయుష్షుని పెంచాలని అన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు వబిలిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ ప్లాస్టిక్ ను నిషేధించి భావితరాలకు ఆదర్శంగా నిలుద్దామని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు నెలలుగా ప్లాస్టిక్ నిషేధంపై వాడవాడలా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని, ప్రజల్లో చాలా మార్పు వచ్చిందని అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వైవిఎల్ఎన్ మూర్తి,అధ్యాపకులు అంబేద్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి మూడు కోట్ల నిధులు విడుదల....

### ప్రభుత్వ విప్ యనమల దివ్య



**అక్షర విజేత కోటనందూరు:** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం,తుని పట్టణాభివృద్ధికి మరో మూడు కోట్లు విడుదల అయ్యాయని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఆమె చెప్పారు. ఇప్పటికే ఇతర నిధులతో తుని పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టామని మరో దఫా ప్రభుత్వం పట్టణాభివృద్ధికి మరో మూడు కోట్లు విడుదల చేసిందన్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా ఈ నిధులను కేటాయిస్తున్నామని ఆమె చెప్పారు.

# ఉత్తరాంధ్ర జిల్లాలకు రెండు ఆర్టీసి సర్వీసులు...

### ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి .. ఎమ్మెల్యే అంజిబాబు...



**అక్షరవిజేత,భీమవరం :** ఉత్తరాంధ్ర జిల్లాలకు రెండు ఆర్టీసి సర్వీసులు ప్రారంభిం చామని, ప్రయాణికులకు ఆర్టీసి మెరుగైన సౌకర్యాలు అందించారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఆర్టీసి బస్టాండ్ లలో రెండు లాంగ్ డిస్టెన్స్ సర్వీసులు భీమవరం నుండి విశాఖపట్నం (వయా నౌడూరు, బ్రాహ్మణ చెర్వు), భీమవరం నుండి పలాస (వయా పాలకొల్లు,కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం, టెక్కలి ) క్రొత్త సర్వీసులను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. డిపో మేనేజర్ పిఎస్విఎం సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ నౌడూరు, పోలమూరు, బ్రాహ్మణ చెర్వు గ్రామాల ప్రజలు నేరుగా విశాఖపట్నం వెళ్ళటానికి ఈ సర్వీసులు ఉపయోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్టీసి సహాయ మేనేజర్ సురేష్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మకట్టు చానెల్ పై అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయకట్టు రైతులు....





**అక్షర విజేత కోటనందూరు:** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం నాతవరం మండలం, రాజుపేట అగ్రహారం వద్ద నిమ్మకట్టు ఛానెల్ పై నీటిపారుదల శాఖ చేపట్టిన అభివృద్ధి పనులను నాతవరం, కాకినాడ జిల్లా, కోటనందూరు మండలాలకు చెందిన ఆయకట్టు రైతులు ఈరోజు పరిశీలించారు.డి. సి. ఉపాధ్యక్షుడు అప్పన దివాణం, సత్య సీతయ్య, సురేశ్ కుమార్, వనిమిన సూర్యారావు,వీసం నూకరాజు, వాసం నాగేశ్వరావు, వీసం చిట్టిబాబు,పి. బాబ్జి, వనిమిన చంటిబాబు, వనిమిన సత్యనారాయణ, దేవాడ దొర, రుత్తల చిట్టిబాబు, గుడివాడ జమీల్, గిరి, మహర్షి రమణ,వర్క్ ఇన్స్పెక్టర్ ఎస్.అప్పారావు,లస్కర్ బొబ్బిలి అప్పలనాయుడు, గుత్తేదారు చిటికెల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయకట్టు రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పనులవల్ల తమకు శాశ్వత పరిష్కారం కాదని, నిమ్మకట్టు నుంచి కనీసం ఒక కిలోమీటర్ మేర సి సి. లైనింగ్ పనులు చెయ్యాలని, గట్టుపై ఇన్స్పెక్షన్ పాత్ ఏర్పాటు చేయాలని,ఆక్రమణకి గురవుతున్న గట్లను సర్వే చేసి పునరుద్దరించాలని రైతులు కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆడిట్



**అక్షర విజేత కుప్పం :** చిత్తూరు జిల్లా కుప్పం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత రెండు సంవత్సరాలకు సంబంధించి అకాడమిక్ ఆడిట్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నారాయణమూర్తి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ షేక్ బే నజీర్, కిరణ్ బాబులు అకాడమిక్ ఆడిటర్లుగా వ్యవహరించారు. అలాగే కళాశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.ం

# చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి



**అక్షరవిజేత,. చింతలపూడి:**చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ కలెక్టర్ కె.వెట్రిసెల్విని విజ్ఞప్తి చేశారు నియోజవర్గంలో ప్రధాన రహదారుల మరామ్మతులు త్వరిగతిన పూర్తి చేయాలని రోషన్ కుమార్ కలెక్టర్ ను కోరగా కలెక్టర్ తక్షణం స్పందించి ఆర్ అండ్ బి అధికారులకు త్వరితగతిని పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు చింతలపూడిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు చింతలపూడి రెసిడెన్షియల్ బాలుర పాఠశాల లో మౌలిక వసతులు కల్పనకు సహకరించాలన్నారు కామవరపుకోటలో బాలుర బాలికల కాలేజ్ హాస్టల్ మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు నియోజవర్గంలో నిర్మాణ దశలో ఉన్న గ్రామ సచివాలయాలు హెల్త్ క్లినిక్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాల్సిందిగా పంచాయతీరాజ్ సీను కలెక్టర్ ఆదేశించారు చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధిపై తాను ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి త్వరలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు లింగపాలెం చింతలపూడి మండలాలను ఏలూరు రెవిన్యూ డివిజన్లో కలపాలని అదేవిధంగా ఉన్న వివిధ రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు జంగారెడ్డిగూడెం సమీపంలోని ఎర్రకాలువ వద్దగల స్పోర్ట్స్ పాఠశాలను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు శివరాత్రి పర్వదినాన బలివే ఘాట్ వద్ద మరణించిన యువకులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక చేయూత అందించాలని రోషన్ కోరగా అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు నియోజవర్గంలోని పలు సమస్యలను శాసనసభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు.శాసన సభ్యులు వెంట మాజీ ఎమ్మెల్యే గంట మురళి రామకృష్ణ జగ్గవరపు ముత్తారెడ్డి, గరిమెళ్ళ చలపతిరావు, మాటూరి వెంకటరామయ్య సాయిల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఈ దేశాల్లో రాత్రి అవదని మీకు తెలుసా..!



**ఫిన్‌లాండ్ :**సాధారణంగా ప్రపంచంలో అన్ని దేశాల్లో 24 గంటలు ఉంటాయి. అందులో 12 గంటలు పగలు, మరో 12 గంటలు రాత్రి. దాదాపు అన్ని దేశాల్లో పరిస్థితి ఇలానే ఉంటుంది. భారతదేశంలో కూడా 12 గంటలు పగలుండగా, మరో 12 గంటలు రాత్రి ఉంటుంది.కానీ కొన్ని దేశాల్లో పగటి సమయానికి , రాత్రి సమయానికి చాలా వ్యత్యాసాలు నెలకొన్నాయి. కొన్ని దేశాల్లో పగలు ఎక్కువ సమయం ఉండగా , మరి కొన్ని దేశాల్లో రాత్రి సమయం ఎక్కువగా ఉంటుంది. అయితే వీటిల్లో పెద్దగా తేడా ఏమీ కనిపించదు.కానీ కొన్ని దేశాల్లో రాత్రి కన్నా పగలే ఎక్కువగా ఉంటుంది. భూమిపై చీకటి కొన్ని గంటలు మాత్రమే ఉండే దేశాలు కొన్ని ఉన్నాయి. ఆయా దేశాల్లో దాదాపు 20 గంటలు పగలే ఉంటుంది. అంటే ఈ దేశాల్లో 20 గంటలు సూర్యుడే దర్శనమిస్తాడు. పగలు ఎక్కువగా ఉండే దేశాలు లిస్ట్‌ను ఓసారి పరిశీలిస్తే.. ఈ జాబితాలో కెనడా దేశం ఉంది. కెనడాలో వేసవి కాల సమయంలో దాదాపు 50 రోజుల పాటు పగలే ఉంటుంది. కేవలం నాలుగు గంటలు మాత్రమే అక్కడ చీకటి పడుతుంది. రాత్రి సమయం అతి తక్కువగా ఉండే జాబితాలో ఫిన్‌లాండ్ కూడా నిలిచింది.ఇక్కడ మే నుంచి జూలై వరకూ పగలే ఉంటుంది. అంటే ఫిన్‌లాండ్‌లో దాదాపు 73 రోజులపాటు పూర్తిగా సూర్యుడే కనిపిస్తాడు. అతి తక్కువ సమయం మాత్రమే ఈ దేశంలో చంద్రుడు కనిపిస్తాడు. ఇక రాత్రి అవని దేశాల జాబితాలో నార్వే సైతం నిలిచింది. ఈ దేశంలో ఏప్రిల్ 10 నుంచి ఆగస్టు 23 వరకూ సూర్యుడే దర్శనమిస్తాడు. అంటే 76 రోజుల పాటు ఇక్కడ చీకటిని చూడలేము.ఐస్‌లాండ్ దేశంలో జూన్ నెలలో సూర్యుడు అస్తమించడు. అలాస్కా (అమెరికా సంయుక్త రాష్ట్రాలు) రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో వేసవిలో దాదాపు 84 రోజుల పాటు సూర్యుడు దర్శనం ఇస్తాడు.గ్రీన్లాండ్ (డెన్మార్క్)ద్వీపంలో వేసవిలో దాదాపు 60 రోజుల పాటు సూర్యుడు అస్తమించడు. స్వీడన్ దేశంలో వేసవిలో దాదాపు 100 రోజుల పాటు సూర్యుడు కనిపిస్తాడు.అంటే ఈ దేశాల్లో కొన్ని గంటల మాత్రమే చీకటి పడుతుందన్న మాట.

# నవజాత శిశువు మరణానికి కారణం అయిన డాక్టర్లు పై చర్యలు తీసుకోవాలి పీడియస్ యూ డిమాండ్




**అక్షర విజేత ఎమ్మిగనూరు :**ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలలో నవజాత శిశువుకు మరణానికి కారణం అయిన నిర్లక్ష్యంగా ఉన్న డాక్టర్లు ,సొంతగా డెలివరీ చేసిన నర్సులపై చర్యలు తీసుకోవాలని పీడీయస్ యూ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ డిమాండ్ చేశారు.అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ప్రజా వేదికలో తహసీల్దార్ శేషాఫణి గారికి ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణం లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు ఈ నెల 9 తేదిన గోనేగండ్ల చెందినా సువార్తమ్మ అనే మహిళ ప్రసవం కోసం 10 గంటలకు వస్తె అక్కడ డ్యూటీ డాక్టర్ లేకపోవడం అక్కడే ఉన్న స్టాఫ్ నర్సులే ఆమెకు అరొకరగా ప్రసవం చేశారు.అదే సమయంలో నవజాత శిశువుకు ఆరోగ్యం బాగోలేదు ఇక్కడ డాక్టరు అందుబాటులో లేదు మీరు వేరే వైద్యశాలకు వెళ్ళండి అని బాధితులకు రేఫర్ చేశారు స్టాఫ్ నర్సులు ఈ మధ్యలో శిశువు మరణించింది.ఇక్కడ డ్యూటీ డాక్టరు అయిన చిన్న పిల్లల డాక్టర్ సమయ పాలనకు రాకపోవడం వలన నిర్లక్ష్యంగా ఉండటం వలన శిశువు మరణించింది అన్నారు గతంలో కూడా ఇలాగా అనేక సంఘటనలు ప్రభుత్వా వైద్యశాలలో జరిగాయి అన్నారు. పేద ప్రజలకు ఆర్థిక స్తోమత లేక ప్రభుత్వ వైద్యశాలకు వస్తె ఇక్కడ డాక్టర్లు నిర్లక్ష్యంగా ఉంటున్నారు.ఈ విషయం పై జిల్లా వైద్య అధికారులు విచారణ చేసి వారం పైగా అవుతున్న ఇంతవరకు చర్యలు తీసుకోలేదు అన్నారు .ఇప్పుడే ఇలాగా ఉంటె రేపు 100 పడకల ఆసుపత్రి అయితే ఇలాగే వ్యవహరిస్తే ఎలా ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన గైనకాలజిస్ట్ డాక్టర్ మరియు చిన్న పిల్లలు డాక్టర్ మరియు గైనకాలజిస్ట్ డాక్టర్ లేకుండాగానే మహిళకు ప్రసవం చేసిన స్టాఫ్ నర్సులు పై చర్యలు తీసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు చిన్న,స్వామి,సురేష్,అఖిల్,వెంకటేష్ పాల్గొన్నారు.

# పెద్దకడుబూరు మండలంలోని రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

**ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న**



**అక్షర విజేత మంత్రాలయం (పెద్దకడుబూరు):**పెద్దకడుబూరు మండలంలోని రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. సోమవారంనాడు స్థానిక పెద్దకడు బూరు మండల తహశీల్దార్ .కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్)జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న మాట్లాడుతూ రాష్ర్ర ప్రభుత్వం పెద్దకడు బూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించింద న్నారు.కానీ నేటి వరకు ఖరీఫ్,రబీ సీజన్లు గడుస్తున్న రైతులకు నష్టపరిహారం అందలేదని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు రైతులకు నేటి వరకు ఒకటి కూడా అమలు చేయలేదని ఆరోపించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ రైతు భరోసా కింద రైతులకు 20 వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు కూడా పంటకు గిట్టుబాటు ధర కల్పించ డంలో విఫలమయ్యారని అన్నారు. కరువు మండలాల్లోని రైతుల కు సబ్సిడీ కింద విత్తనాలు ,ఎరువులు,పురుగుమందులు రాష్ట్ర ప్రభుత్వమే అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐకే ఎంఎస్ జిల్లా నాయకులు హనుమంతన్న నాయకులు పెద్దా రెడ్డి,ఐ.ఎఫ్.టి.యు నాయకులు ఎస్.బాలరాజు,బాబు,పి.వై.ఎల్ నాయకులు మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలి**

**పట్టణ ప్రజల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పట్టణ కమిటీల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి:**ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ కమిటీల ఆధ్వర్యంలో మార్చి 10 నుండి 16 వరకు సూర్యాపేట పట్టణంలో నిర్వహించిన సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షను సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుండి 16 వరకు ప్రజా సమస్యల పరిష్కారానికై సర్వే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ సర్వే సందర్భంగా సూర్యాపేట పట్టణంలో అనేక సమస్యలు పార్టీ దృష్టికి వచ్చింద న్నారు. సూర్యాపేట పట్టణంలో శివారు ప్రాంతాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. అనేక వారు డలలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధిలైట్లు, త్రాగునీరు, పారిశుధ్య సమ స్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు.ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో దోమలు విపరీతంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజల కు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని కోరారు. సూర్యాపేట పట్టణంలో ఉన్న భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంత పేదలను ఆదుకునేందుకు ఉపాధి హామీ పనులు అన్ని వార్డులలో కల్పించాలన్నారు. రేషన్ కార్డు లేక ప్రజలు గత 11 సంవత్సరాల నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.వృద్ధులు,వితంతులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేతి వృత్తిదారులు పింఛన్లు కొన్ని సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్ మంజూరు చేయాలన్నారు. మహిళలకు గృహలక్ష్మి పథకం కింద నెలకు 2500 ఇవ్వాలన్నారు. ప్రభుత్వం తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ పాల్గొని సంఘీభావం ప్రకటించారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, మేకన బోయిన శేఖర్, మద్దెల జ్యోతి, వీరబోయిన రవి, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి, సిపిఎం 3 టౌన్ కార్యదర్శి చెట్లంకి యాదగిరి, సిపిఎం పార్టీ రూరల్ మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మేకన బోయిన సైదమ్మ, మందడి రామ్ రెడ్డి, కోట సృజన, కంచు గట్ల శ్రీనివాస్, నారాయణ వీరారెడ్డి, అర్వపల్లి లింగయ్య, పందిరి సత్యనారాయణ రెడ్డి, కామ్రేడ్ శ్రీనివాస్, రెడ్డి మోహన్ రెడ్డి, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, గుండాల పుల్లయ్య, ఒట్టే ఎర్రయ్య, కప్పల సత్యం, బుద్ధ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి





**సి పి ఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు యాత్రను ప్రారంభించిన రాష్ట్ర కమిటీ సభ్యురాలు నాగమణి**

**అక్షర విజేత / బుట్టాయిగూడెం:**బుట్టాయిగూడెంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద బుట్టాయిగూడెం మరియు పోలవరం మండల కమిటీలు చేపట్టిన ప్రజా చైతన్య యాత్రను సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు నాగమణి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యిందని ఆరోపించారు. విభజన హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని ఆమె మండిపడ్డారు. జీవో నెంబర్ 3కి చట్టబద్ధత కల్పించాలని, ఏజెన్సీ ప్రాంతాలలో ప్రత్యేక డీఎస్సీ ని ప్రకటించాలని నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికలలో విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పి , ఇప్పుడు విద్యుత్ భారం ప్రజలపై మోపుతున్నారని, స్మార్ట్ మీటర్లు బిగించి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ధ్వజమెత్తారు. బుట్టాయిగూడెం మరియు పోలవరం మండల కార్యదర్శులు తెల్లం రామకృష్ణ, కారం భాస్కర్ లు మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పోలవరం నిర్వాసితులందరికీ పరిహారం మరియు పునరావాసం కల్పించాలని అన్నారు. పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వాటిని త్వరితగతిన పూర్తిచేసి నిర్వాసితులకు సరైన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులు సాగు చేసుకుంటున్న ఎల్ టి ఆర్ మరియు 1/70 భూములకు పట్టాలు ఇవ్వాలని, అటవీ హక్కుల చట్టం 2006 అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుట్టాయిగూడెం మరియు పోలవరం మండలాలలో ప్రభుత్వ ఆసుపత్రులను త్వరితగతిన నిర్మించి గిరిజనులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎన్నికలలో ఇచ్చిన మన్యం జిల్లా హామీని నెరవేర్చాలని అన్నారు. ఈ యాత్రలో మండల నాయకు లు పోలోజు నాగేశ్వరరావు, చంద్రు బుల్లెమ్మ, భీమరాజు, సత్యనారాయణ, అనూష మరియు గంగరాజు పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL/2021/81079 ,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com